జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 9 | ఏప్రిల్ | 2025 • పేజీలు : 5

## సన్న బియ్యం భోజనం చేసిన ఎమ్మెల్యేకోరం, కలెక్టర్, ఐటీడీఏ పిఓ



**టేకులపల్లి, ఏప్రిల్ 08, ప్రజాజ్యోతి:** మండలం లచ్చగూడెం గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా మంగళవారం లచ్చగూడెం గ్రామం నందు సన్న బియ్యం లబ్ధిదారుడు అయినటువంటి గుమ్మడి సురేష్ – శశికల ఇంట్లో భోజనం చేసి వారితో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని వారితో ముచ్చటించి

మిగతా 2 లో...



- పిఓ రాహుల్ కు గవర్నర్ అభినందనలు
- ట్రైబల్ మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్
- గిరిజన సాంప్రదాయ స్వాగతం
- గిరిజన సంస్కృతి గొప్పది : గవర్నర్ జిష్ణుదేవ వర్మ

# వాహ్వా... ట్రైబల్ మ్యూజియం..!

**భద్రాచలం , ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి:** భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ కు ఐటీడీఏ వద్ద గిరిజన సంప్రదాయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి గవర్నర్ ఐటీడీఏ పీవో రాహుల్ ని ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని గవర్నర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ట్రైబల్ మ్యూజియంను ఆధునికరించాలని ఐటిడిఎ పిఓను కోరారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను తయారు చేస్తున్న గిరిజనులకు వాటిని సందర్శకులకు విక్రయించి ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ట్రైబల్ మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మట్టి ఇల్లులు, ట్రెడిషనల్ హౌస్ లు వీక్షించి గవర్నర్

మిగతా 2 లో...



## అవగాహనే... ఆరోగ్య ఆయుధం..

- సింగరేణియులకి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తాం..
- ఆరోగ్య అంశాలను మెరుగుపరచడమే తమ ధ్యేయం
- త్వరలోనే కేథలాబ్ ప్రారంభించుకుంటాం
- ఈ బాధ్యత అప్పగించినందుకు యాజమాన్యానికి ధన్యవాదాలు
- సింగరేణి ముఖ్య వైద్యాధికారి కిరణ్ రాజ్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి):** సింగరేణియులకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, సరైన సమాచారాన్ని అందించడం, ఆరోగ్య సంరక్షణ పట్ల ఒక చైతన్యాన్ని తీసుకురావడం ఎంతో ముఖ్యమని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంఓ) కిరణ్ రాజ్ కుమార్ తెలిపారు. ఇలా అవగాహన పెంచడం

మిగతా 2 లో...

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, ఏప్రిల్ 08, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, కోయగూడెం గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ఇండ్లకు నేడు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జీతేష్ వి పటేల్, ఐటీడీఏ పీవో రాహుల్ లు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అతి త్వరలో మండల పరిధిలోని

మిగతా 2 లో...



## ' పోషణ పక్షం ' సమన్వయంతో నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి:** జిల్లాలో పోషణ పక్షం ( పోషణ పక్వాడ ) కార్యక్రమాన్ని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం నిర్వహణపై

మిగతా 2 లో...



## సన్న బియ్యం భోజనం చేసిన ఎమ్మెల్యేకోరం, కలెక్టర్, ఐటీడీఏ పిఓ



(మొదటి పేజీ తరువాయి...)

అతి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియ మొదలవుతుందని వారికి తప్పకుండా కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో కుటుంబికులు హర్షం వ్యక్తం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణి పథకం ఒక్కటే కాకుండ ప్రభుత్వం అందించే పథకాలు అన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య , భద్రాద్రి జిల్లా కలెక్టర్ జీతేష్ వి పటేల్ ,ఐటీడీఏ పీవో రాహుల్ కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ , కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా, తహసీల్దార్ నాగభవాని,డీఎస్పీ చంద్ర భాను ,ఎంపీడీఓ రవీందర్ , ఎంపిఓ గణేష్గాంధీ, సిఐ తాటిపాముల సురేష్ ,ఎస్సైలు పోగుల సురేష్, శ్రీకాంత్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్,నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు,రెడ్యానాయక్, వీరభద్రం,బండ్ల రజినీ, శ్రీనివాస్, శశికల,సరిత, రజియా, శంకర్, ముచ్చా సుధాకర్ బానోత్ రవి,భద్రు, సర్దార్,లక్కినేని శ్యామ్ ఖానా, సుధాకర్, బానోత్ సురేందర్, సుభాష్ చంద్ర బోస్, సామినేని సాయి, శివాజీ, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



(మొదటి పేజీ తరువాయి...)

అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబానికి ఇండ్లను మంజూరు చేయిస్తామని ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిజమైన పేదవాళ్ళని గుర్తించి పారదర్శకంగా ఎంపిక పక్రియ నిర్వహించి వారికీ ఈ పథకాన్ని అందజేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ ఉమా, తహసిల్దార్ నాగ భవాని ,డి.ఎస్.పి చంద్ర భాను,ఎంపీడీఓ రవీందర్,ఎంపిఓ గణేష్ గాంధీ, సీ ఐ తాటిపాముల సురేష్ , ఎస్సై లు పోగుల సురేష్, శ్రీకాంత్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, రెడ్యానాయక్, వీరభద్రం, బండ్ల రజినీ – శ్రీనివాస్, శశికల, సరిత, రజియా, రాందాస్ ఖానా,సుధాకర్, బానోత్ సురేందర్, సుభాష్ చంద్ర బోస్, సామినేని సాయి, శివాజీ, జాల గణేష్, వినయ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# వాహ్వా...ట్రైబల్ మ్యూజియం ...!








(మొదటి పేజీ తరువాయి...)

ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలను చవిచూసి మరల భద్రాచలం వచ్చినప్పుడు తప్పనిసరిగా గిరిజన వంటకాలను తనివి తీర భోజనం చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ' పోషణ పక్షం ' సమన్వయంతో నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణలో భాగంగా పోషణ పక్షాన్ని ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ లక్ష్యం ప్రధానంగా బలహీనంగా, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు మరియు కౌమారదశలో ఉన్న బాలికలను గుర్తించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల సమన్వయం అవసరమని చెప్పారు. పోషణ లోపం నివారణలో భాగంగా ఏ గ్రామంలోనూ పోషక లోపం ఉండకుండా చేయాలనే ప్రధాన భావంతో విజయవంతం చేసి పరిపూర్ణ ఆరోగ్యవంతం తయారు చేయాలని చెప్పారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో పోషక లోపం ఉన్న గర్భిణీల వివరాలను ఐసిడిఎస్ వారికి అందించాలని వారు వారికి సరైన పోషక ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ విధంగా ఐసిడిఎస్ వారు పోషకాహార లోపం , ఎత్తు తక్కువగా ఉన్న పిల్లల వివరాలను వైద్య శాఖ అధికారులకు అందించాలని వారు వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ పోషకాహార మేళాలో భాగంగా, వివిధ రకాల పోషకాహార వంటకాల ప్రదర్శనను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వంటకాలు గర్భిణీలు, బాలింతలు ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి ఉపయోగపడేలా రూపొందించాలని తెలిపారు. ఈ మేళాలో పోషకాహార నిపుణులు పాల్గొని ప్రజలకు పోషకాహారంపై సలహాలు అందించాలన్నారు. పోషకాహార మేళాలో, వివిధ రకాల



పోషకాహార ఉత్పత్తులను విక్రయించాలని, ఈ ఉత్పత్తులు గర్భిణీలు, బాలింతలు ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి తెలిపారు . ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, నగరంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్, బస్తీ దవాఖానాలలో హిమోగ్లోబిన్ పరీక్షా వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. 12 సంవత్సరాల బాలికల నుంచి 55 సంవత్సరాల మహిళల అనారోగ్య సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలన్నారు. అనంతరం పోషణ పక్షం వాల్ పోస్టర్ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళ సంక్షేమ అధికారి లేనినా, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనే ఆరోగ్య ఆయుధం..

(మొదటి పేజీ తరువాయి...)

ద్వారా ఆరోగ్య గందలాన్ని నివారించడమే కాకుండా, ప్రతి ఉద్యోగి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఓ ఆయుధంగా సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సింగరేణి ఆసుపత్రులకు నూతన ముఖ్య వైద్య అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆయన మంగళవారం ప్రజాజ్యోతితో ముచ్చటిం చారు. తనపై నమ్మకంతో సింగరేణి యాజమాన్యం అప్పగించిన ఈ బాధ్యతను అహర్నిశలు శ్రమించి నిలబెట్టుకుంటానని ధీమావ్యక్తం చేశారు. సంస్థ వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రుల పైన ప్రత్యేక దృష్టి సారించి, కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానన్నారు. దళారుల చొరబాటుతో మెడికల్ బోర్డు నిర్వహణ యాజమాన్యానికి, వైద్య విభాగానికి తలనొప్పిగా మారిందని, దీనిపై సమగ్రంగా దృష్టి సారించి ఎలాంటి అవకతవకలకు చోటు ఇవ్వకుండా ముందుకు సాగుతామన్నారు. దళారులు ఎవరైనా ఉద్యోగులను మోసగించే ప్రయత్నం చేస్తే యాజమాన్యం ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఈఎన్టి వైద్య నిపునిగా 1998లో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి సంస్థవ్యాప్తంగా ఉన్న అన్ని ఆసుపత్రులలో సేవలందించానని, ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ పట్ల నిస్వార్థమైన వైద్య సేవలు అందించేందుకు పాటుపడతానన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రధానంగా పరిసర ప్రాంతాలు స్వచ్ఛతతో ఉండాలని, దీనికై కార్మిక వాడలన్నీ పూర్తిగా పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులలో చైతన్యం తెస్తామన్నారు. సంస్థ యాజమాన్యం సహకారంతో ఆస్పత్రులను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. కేథలాబ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహణ చర్యలు మొదలయ్యాయని, త్వరలోనే వీటిని ప్రారంభించుకుంటామని హర్షం వ్యక్తం చేశారు. గతంలో కొందరి వైద్యాధికారుల నిర్వాకం వల్ల ఆసుపత్రులలో సమన్వయం కొరత ఏర్పడిందని, యాజమాన్యం అన్నింటికీ సహకరిస్తున్న కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. ఇకపై ఎలాంటి సమస్యలు పునరావృత్తం కాకుండా వైద్వ విభాగానికి పూర్వ వైభవం తీసుకొస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# నూతన సీఎంఓను కలిసిన సిఐటియు బృందం



**కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్08, ప్రజాజ్యోతి :** సింగరేణి ప్రధాన హాస్పిటల్ నూతన సీఎంఓ ( చీఫ్ మెడికల్ ఆఫీసర్) గా డాక్టర్ కిరణ్ రాజ్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిఐటియు కొత్తగూడెం బృందం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించారు. సింగరేణి కార్మికులకు మంచి వైద్య సేవలు అందించాలని ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిఐటియు బృందం కోరింది. దీనికి సీఎంఓ కిరణ్ రాజ్ అంతకుముందున్న అడ్మినిస్ట్రేషన్ కు భిన్నంగా వ్యవహరిస్తానని కార్మికులకు మంచి వైద్య సేవలు అందిస్తానని అందుకు యూనియన్లు సహాయ సహకారాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బృందం వై. వెంకటేశ్వరరావు, సూరం అయిలయ్య, గడల నరసింహారావు, కొత్తపల్లి రమేష్ బాబు, ఎలగొండ శ్రీరామమూర్తి, ఎలగొండ రఘు, నాగేశ్వరరావు, ఇందిరా, జ్యోతి, సుందరి, భార్గవి, ప్రకాష్, సమ్మయ్య, నర్సయ్య, సుధాకర్, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజానికి అంగన్వాడీ కృషి

- బాలల అభివృద్ధికి బలమైన అడుగు
- గర్భిణీ మహిళలకు తల్లులకు పోషణపై అవగాహన
- ఆరోగ్యానికి మార్గం పోషణ్ పక్వాడ





**కొత్తగూడెం, ఏప్రిల్ 08, ప్రజాజ్యోతి :** పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండాలంటే చిన్ననాటి నుండే సరైన పోషకాహారం ఎంతోకీలకం ఈ లక్ష్యంతోనే ప్రభుత్వం ప్రారంభించిన పోషణ్ అభియాన్‌లో భాగంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 8 నుండి 22వ తేదీ వరకు "పోషణ్ పక్వాడ" కార్యక్రమాలు నిర్వహించబడుతాయని సీడీపీఓ.పద్మశ్రీ తెలిపారు. మంగళవారం పోషకాహారంపై అవగాహన పెంపొందించడానికి, పిల్లలు, గర్భిణీమహిళలు, తల్లులలో సజీవ చైతన్యం నింపేందుకు అంగన్వాడీ కేంద్రాలు విశేష కృషి చేస్తున్నాయాని అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లి మండలం కిన్నెరస్టీల్, వెంకటేశ్వర కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఈ సంవత్సరం పోషణ్ పక్వాడ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా పోషకాహార ప్రదర్శన స్థానికంగా లభ్యమయ్యే కూరగాయలు, కందులు, మిల్లెట్లు ఆధారంగా తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహారాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు, మహిళలకు శరీరానికి అవసరమైన పోషకతత్వాల గురించి వివరించడమేకాకుండా సరైన ఆహార అలవాట్లు ఎలా ఉండాలో సూచనలు ఇచ్చారు.

**పోషకాహార ప్రదర్శనలు** అంగన్వాడీ కేంద్రాల్లో స్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలున్న ఆహార పదార్థాల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

**ఆరోగ్య పరీక్షలు** చిన్నపిల్లలకు,గర్భిణీలకు ఉచిత ఆరోగ్యతనిఖీలు, బరువు కొలవడం, హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.

**తల్లులకోసం అవగాహన శిబిరాలు** గర్భధారణ సమయంలో తినాల్సిన ఆహారం, పుష్కలమైన పాల ఉత్పత్తికి అవసరమైన పోషకతత్వాలు గురించి సూచనలు ఇచ్చారు.

**పిల్లల నాటికలు,పాటలు** చిన్నారులు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా సందేశాన్ని అందించారు. పోషణ్ పక్వాడ పథకంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి నాంది పలుకుతూ అంగన్వాడీ టీచర్ల కృషి, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సీతా మంగమ్మ అంగన్వాడీ టీచర్లు శ్రీపతి రాజేశ్వరి, ఏర్పుల గునమ్మ, ఆయాలు జి.పద్మ, ఎల్.గంగా, ఎం విజయలక్ష్మి తల్లులు, గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం

- స్వీట్స్ పంపిణీ చేసిన డా.పిడమర్తి రవి



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అరికెళ్ల తిరుపతిరావు ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో స్వీట్లు పంపిణీ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై మాదిగల పక్షాన సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారీ వినాయక రావు, మాదిగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వరావు , దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య, పాతకోటి కరణ్ , దేవరకొండ నరేష్ , మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, గద్దల భాను, గద్దల గౌతం పాల్గొన్నారు.

## గోనెల సిద్దయ్య మృతి బాధాకరం

- ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు టౌన్, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి:** తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోనెల సిద్దయ్య మృతి బాధాకరమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని సత్యనారాయణపురంలో ఈ నెల 7న హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన గోనెల సిద్దయ్య మృతదేహాన్ని మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోనెల సిద్దయ్య కుటుంబానికి అండగా నేనున్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మాజీ యంపిటీసిలు పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, కౌన్సిలర్ వార రవి, నాయకులు ఎర్రసంగి వెంకన్న, డి. శివకుమార్, సైదా మియా, అఫ్రీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె . సాబీర్ పాషా
- ప్రగతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన సాబీర్ పాషా




**కొత్తగూడెం , ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి :** క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపుకోసం కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా క్రీడాకారులను కోరారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రగతీ ప్రీమియర్ క్రికెట్ లీగ్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు క్రీడా, సంస్కృతిక రంగాలవైపు దృష్టి సారించాలని సూచించారు. యువత ఆధుని కపోకడలకు ఆకర్షితులవకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని మంచి భవిశ్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని భవిష్యత్తులో జరిగే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, క్రీడామైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని, వారి కృషికి క్రీడాకారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, కత్తెర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు నాయని రాజు




**ఇల్లెందు, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి :** అకాల వర్షంతో ఇల్లందు మండలం మర్రిగూడెం. పోలారం, కొమరారం, పోచారం బోయతండా, మాణిక్యారం, ముత్తారపుకట్ట, మసివాగు గ్రామాలలో పెనుగాలులతో వరి, మొక్కజొన్న పంటలు నేలమట్టమయ్యాయని, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు నాయని రాజు, అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి శ్రీ రామ్ కోటయ్య, అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి జూకంటి గాంధీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు డిమాండ్ చేశారు. మంగళవారం పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గాలం కష్టపడి కంటికి రెప్పలా కాపాడుకొని నోటి కందిన ముద్ద నేలమట్టం కావడంతో ఇల్లందు మండల పరిధిలో గల రైతులు బోరున విలపిస్తున్నాని పేర్కొన్నారు. అకాల వర్షంతో నష్టపోయిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, కల్లం మీద తడిసిన గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మొక్కజొన్న పంట ఎకరాకు రూ. 25 వేల, వరి పంటకు ఎకరాకు రూ. 35 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు. అజ్మీర బిచ్చ, వాంకుడోత్ శంకర్, కోరం ముత్తక్క, ఇస్లావత్ కోటేష్, బుర్ర లక్ష్మయ్య, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ధరావత్ దేవా, ప్రాంతీయ కమిటీ నాయకులు కుంజా సమ్మన్న, భూక్య పాషా, తనకం సత్యం, కాంపాటి ఎలేందర్, కాంపాటి జగ్గులు, అజ్మీర ఈరు, ధరావత్ పాప, కుంజ కృష్ణ, ధరావత్ హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ విక్రయాలపై దాడులు



**ఇల్లందు, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి:** పట్టణంలోని ఆంబజార్ లో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను విక్రయిస్తున్న షాపులపై మంగళవారం మున్సిపల్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వస్తువులను విక్రయిస్తున్న షాపుల నుండి ప్లాస్టిక్, డిస్పోజల్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కేవలం మెటీరియల్ మాత్రమే స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి పెనాల్టీలు విధించలేదు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 120 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం గల నాన్ ఓవెన్ బ్యాగులను మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షం వల్ల మామిడి రైతులకు అపార నష్టం



**టేకులపల్లి, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలో గత రాత్రి వచ్చిన అకాల వర్షం, గాలి దుమ్ముకు ఉమ్మడి గంగారం, బోడు, కోయగూడెం గ్రామ పంచాయితీలలో ఉన్న మామిడి రైతులకు తీవ్ర నష్టం కలిగింది. మంగళవారం టేకులపల్లి మండలంలో గత రాత్రి వచ్చిన చిరుజల్లుతో కూడిన గాలి దుమ్ముకు చింతోని చెలక, మేళ్ళమడుగు, సంపత్ నగర్, వజ్జోనిగూడెం, బోడు, కోయగూడెం, తదితర గ్రామాలలో మామిడి రైతులకు తీవ్ర నష్టం కలిగింది. మండలంలో సుమారుగా 200 ఎకరాలలో మామిడి తోటలలో మామిడి కాయలు రాలి కిందపడి రైతులకు నష్టం కలిగింది దీనిపై రైతులు ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరారు. అలాగే పలు గ్రామాలలో చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. దీంతో మండలంలో పలు గ్రామాలకు రాత్రి కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



**అన్నపురెడ్డిపల్లి , ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి:** అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదేశానుసారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల మర్రిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్సా వెంకట్ చేతుల మీదుగా పొడిచేటి కొండలరావుకి ,గాలం శివ కి అబ్బుగూడెం గ్రామం లోని అర్చన భరత్ , జబ్బురు శాంత, కర్రీ నాగేష్ , కర్రీ మహేశ్వరి కి అందజేశారు . ఈ కార్యక్రమంలో మర్రిగూడెం, అబ్బుగుడెం గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు వీరబోయిన నాగేశ్వరావు, మరకల లక్ష్మారెడ్డి,దుబ్బాకుల రాము, పరదాల రవి , వీరబోయిన వెంకటేశ్వర్లు, వీరబోయిన పుల్లారావు, సవలం కృష్ణ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని రేగళ్ల రేంజ్ పనులను పరిశీలించిన ఎఫ్ డీఓ

- **రాబోయే రోజుల్లో జంతువులకు నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి : ఎఫ్ డి ఓ**





**ఆళ్ళపల్లి , ఏప్రిల్ 07, ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో కిన్నెరసాని వన్యప్రాణి విభాగం లో అడవిలో అభివృద్ధి పనులను జంతువులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చెక్ డ్యాం లు పీటీలు ఏర్పాటు చేశామని, ఎప్ డీఓ డబ్ల్యూ ఎల్ ఎం బీ బాబు, రేగళ్ల రేంజ్ ఎఫ్ఆర్ఓ జేశ్వంత్ అన్నారు. మంగళవారం కిన్నెరసాని రేగళ్ల రేంజి పరిధిలో ఉన్న అడవిలో చెక్ డాంలు. వాచ్ టవర్. మర్కోడులో ఉన్న నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సిబ్బందితో మాట్లాడుతూ ఎండాకాలంలో అడవి లో ఉన్న జంతువులకు నీటి ఎద్దడి ఉండొద్దని పీటీలలో నీరు నిల్వ ఉండే విధంగా చూడాలని వేటగాళ్లు జంతువులను వేటాడకుండా చూసే విధంగా అడవి లో ఉన్న జంతువులకు పీటిల దగ్గరకు నీరు తాగటానికి వచ్చే క్రమంలో ఎలాంటి హాని కలగకుండా పీటిల దగ్గర సీసీ కెమెరా ఫుటేజ్ లను ఏర్పాటు చేశామని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఎవరైనా అడవిని నరికిన పోడు భూములు చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. కొత్తపోడు నరికితే తక్షణమే వారికి ఉన్న పోడు భూమి పట్టాని రద్దు చేయాలని ఫారెస్టు సిబ్బందికి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ బీట్ అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి క్రియాశీలక సభ్యుల సమ్మేళనం



**టేకులపల్లి, ఏప్రిల్ 08,ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలో బీజేపీ క్రియాశీలక సభ్యుల సమ్మేళనం ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు జల్లరపు శ్రీనివాసరావు హాజరయ్యారు. మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలో బీజేపీ క్రియాశీలక సభ్యుల సమ్మేళనం మండల ప్రధాన కార్యదర్శి బాధావత్ సురేష్‌నాయక్ అధ్యర్యంలో జరిగి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా నాయకులు జల్లరపు శ్రీనివాసరావు హాజరైనారు. వారు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 11 సంవత్సరాల పాలనలో పేద ప్రజల కోసం దేశం కోసం అనేక సంక్షేమ పథకాలు సంస్కరణలు అమలు చేశారని తెలియజేశారు.జన సంఘ్ నుండి బీజేపీ పార్టీ గా అవతరించి 45 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా అటల్ బిహారీ వాజ్ పై శత జయంతి వేడుకలు జరుపుకుంటున్నామని ఇద్దరు ఎంపీ లతో మొదటి సారిగా గెలిసిన బీజేపీ పార్టీ,,,303 స్థానాలతో పూర్తి మెజారిటీతో 3వ సారి అధికారంలో వచ్చి స్వచ్చ భారత్ ఐస్మన్ భారత్ ట్రిపుల్ తలాక్ వాక్స్ బోడ్ ఆర్టికల్ 370 రద్దు అయోధ్య రామ మందిరం అంత్యోదయ పథకం ప్రపంచంలో 5 వ ఆర్థిక వ్యవస్థ మేకింగ్ ఇండియా డిజిటల్ ఇండియా ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హాథీరామ్ నాయక్ ,సీనియర్ నాయకులు చిక్క వెంకటేశ్వర్లు ,మంత్య నాయక్ జిల్లా నాయకులు పుణ్య నాయక్, వెంకటేశ్వర్లు ,జామల్, వినోద్, నవీన్, రాందాస్ గంగా తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభి రామయ్యకు... తల్లి సీతమ్మకు పవళింపుసేవ

- **భక్త పారవశ్యంతో తరించిన భక్తులు**



**అ శ్వారావుపేట , ఏ ప్రిల్ 08, ప్రజాజ్యోతి:** పట్టాభి రామయ్య చూడచక్కని తల్లి సీతమ్మకు శనివారం రాత్రి శ్రీ షిర్డీసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులు భక్త పారవశ్యంతో పవళింపు సేవ నిర్వహించారు. స్వామి కళ్యాణం జరిగిన మూడో రోజు జరిపే ఈ పవళింపు సేవ కార్యక్రమం ఆద్యంతం శ్రీరామ మంత్రోచ్చరణ మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన ఉయ్యాలలో సీతమ్మ తల్లిని, స్వామివారిని అద్భుతంగా అలంకరించి పవళింపు చేశారు ఈ సమయంలో స్వామివారికి తొమ్మిది రకాల స్వీట్లు తొమ్మిది రకాల పండ్లు తో పాటు బాదం కలిపిన పాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులు ప్రత్యేక హారతులతో స్వామిని ఆరాధించారు ఈ కార్యక్రమంలో షిర్డీసాయి సేవాసమితి అధ్యక్షులు పంబిహరిబాబు,మల్లీశ్వరి, ముళ్ళపూడి సూరిబాబు, విమల శ్రీదేవి, పునుకొల్లు మనోహర్ , బిందు మాధవి, కట్టా సుబ్బారావు,పార్వతీ, కన్నెబోయిన రమాదేవి, నీలిమ, స్వప్న, గౌరీ, జ్యోతి,పుప్పాల శివశంకర్, పాల్గొన్నారు.

## గిరిజన ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో



**టేకులపల్లి, ఏప్రిల్ 08, ప్రజాజ్యోతి :** భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ టేకులపల్లి లోని కాలనీ తండా గిరిజన ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల విద్యా ప్రామానాలను వివిధ అంశాల వారీగా పరిశీలించారు. ఉద్దీపకం లోని వివిధ అంశాలు, గణితం, తెలుగు, ఆంగ్లంలలో పరిశీలన చేశారు. విద్యార్థులు అన్నీ రకాల ప్రశ్నలకు చక్కగా సమాధానం చెప్పారు. పిఓ చాలా ఓపిక గా, గణితం, ఆంగ్లం, తెలుగులకు సంబంధించిన అంశాలు అడగగా విద్యార్థులు బ్లాక్ బోర్డుపై సరియైన సమాధానాలు రాసి చూపించారు. పిఓ సంతృప్తి చెంది విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఆశ్రమ ఉన్నత పాఠశాల కోయగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. అమర్ సింగ్ మాట్లాడుతూ ఉద్దీపకం ను ప్రవేశపెట్టిన పిఓ కి ధన్యవాదాలు తెలుపుతూ ఉద్దీపకం వలన గిరిజన పిల్లలకు చక్కగా అవగాహనతో విద్యా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. ప్రాజెక్టు అధికారి వెంట ఇల్లందు గిరిజన సంక్షేమ సహాయ అధికారిని సూర్ణపాక రాధమ్మ, వేతన కేంద్ర ప్రధానోపాధ్యాయులు బి. అమర్ సింగ్ , పాఠశాల ఉపాధ్యాయురాలు యల్. విజయ ఉన్నారు.

## మోటర్ సైకిల్ మిస్సింగ్ కేసు నమోదు



**టేకులపల్లి, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి :** నాలుగు రోజుల క్రితం మోటర్ సైకిల్ మిస్సింగ్ అయిన సంఘటన మండలంలో ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్సై పి. సురేష్ తెలిపిన వివరాల ప్రకారం నాలుగో తేదీన సాయంత్రం పాల్వంచ పట్టణానికి చెందిన గంగపురి దుర్గాప్రసాద్ అనే వ్యక్తి తన స్పెడర్ మోటర్ సైకిల్ని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో ఓ ఇంటికాడ పెట్టి డోర్నకల్ బంధువుల ఇంటికి వెళ్లి మరుసటి రోజు వచ్చి చూసుకునే సరికి మోటర్ సైకిల్ కనిపించడం లేదని అన్ని చోట్ల వెతికిన దొరకకపోయేసరికి గంగపురి దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో నిందితుడి వీడియో రికార్డు అయ్యింది అని తెలిపారు.

# మహిళలకు ఆహార భద్రత పై శిక్షణ నిర్వహించాలి

- ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి
- ప్రజల ఆరోగ్యం కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి:** జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఆహార భద్రత , ఆరోగ్యకరమైన ఆహారాలపై జిల్లా స్థాయి సలహా కమిటీ డి ఎల్ ఎ సి )మిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ. జిల్లాలోని ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు నాణ్యమైన ఆహారం ప్రజలకు అందించడానికి అవసరమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హోటల్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులు వాడిన నూనెను బయో డీజిల్ సంస్థలకు అమ్మకం చేపట్టే విధంగా జిల్లా ఇండస్ట్రీ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల శ్రేయస్సు కోసం వ్యాపారస్తులు ఆహార భద్రత యొక్క ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ తెలిపారు. మార్కెట్లో నాణ్యమైన , పరిశుభ్రమైన ఆహారం లభ్యత కొరకు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అనారోగ్యకరమైన గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులను, ముఖ్యంగా పిల్లలను లక్ష్యంగా చేసుకుని వాటి అమ్మకాలను పర్యవేక్షించడం ,, వాటిని నివారించడానికి నిరంతర సోదాలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మార్కెట్లలో బేకరీ వస్తువులు, పాలు, వంటనూనె, చికెన్, మాంసం నిల్వలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చాట్ బండి, పౌల్ట్రీ ఇతర రోజువారీ వినియోగ వస్తువులు నాణ్యతను పర్యవేక్షిస్తూ, నాణ్యమైన వాటిని విక్రయించేలా వ్యాపారస్తులకు శిక్షణ తరగతులు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో ఫుడ్ పాయిజన్ కేసులు ఎన్ని నమోదవుతున్నాయి, అవి కలుషిత నీటి వలన, సరిగా ఉడికించకపోవడం వలన లేదా పాడైపోయిన ఆహార పదార్థాలు ఉపయోగించటం వలన జరిగినదో నిర్ధారించాలన్నారు. ఎఫ్ ఓ ఎస్ టి ఏ సి కి సంబంధించి, ఆహార భద్రత ధ్రువీకరణ వ్యవస్థ కింద ఆహార వ్యాపారాలకు క్రమబద్ధమైన శిక్షణ నిర్వహించాలన్నారు. ఆహారం వ్యాపారాలలో వచ్చిన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. మహిళ సమాఖ్య సభ్యులకు ఆహార భద్రతపై శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల్లో వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆహార పదార్థాల నిల్వ చేయు ప్రదేశాలు, వంటగది తనిఖీ చేసి ఏమైనా సమస్యలుంటే నివేదికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ఆహారం నిల్వలు చేయుచోట ఎలుకలు పురుగులు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. 100 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని రానున్న పది రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలు వసతి గృహాల్లో పర్యటించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల , వసతి గృహ ఆవరణలో మునగ ,ఔషధ మొక్కలను అధికంగా నాటాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో లభ్యం అయ్యే ఇప్పపువ్వు కాజు, బాదం కంటే ఎక్కువ పోషక విలువలు ఉన్నాయని వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆహార పదార్థాలు నిల్వ చేయడానికి గాను అవసరమైన సోలార్ డ్రైవర్లు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని, దాని ద్వారా ఆహారం వృధా కాకుండా ఉండాలని దానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో అవసరానికి సరిపడ వరి సాగు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పౌరసరఫరాల అధికారులు జిల్లాలోని దుకాణాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. అదేవిధంగా రేషన్ కార్డు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ,గర్భిణీలకు మంచి పోషక ఆహారం అందించాలని అన్నారు. వేసవిలో ఐస్ వినియోగం అధికంగా ఉంటుందని, ఆ యొక్క ఐస్ ఎక్కడి నుంచి వస్తుంది, ఐస్ తయారీకి ఉపయోగించే నీరు వారు పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయాలన్నారు. ఏప్రిల్ ,మే నెలలో ఆహార వ్యాపారులను కేటగిరి వారీగా ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఆహార పదార్థాల వినియోగం, ఆహార పదార్థాల తయారీలో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మంచిగా నాణ్యత ప్రమాణాలు పాటించే వ్యాపారస్తులకు ధ్రువీకరణ పత్రాలు అందించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించిన వారికి జరిమానా వ్యాపారాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పరిశ్రమల శాఖ అధికారి పృథ్వి, కన్స్యూమర్ ఆర్గనైజేషన్ మెంబర్లు శ్యాం కుమార్, సంపత్ కుమార్, ఆహార వ్యాపారస్తులు కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ప్రజల్లో ముఖ్యమంత్రి పర్యటన నిరుత్సాహాన్ని నింపింది

- భద్రాద్రి పట్టణ సమస్యలపై నోరు విప్పని ముఖ్యమంత్రి
- ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన ముఖ్యమంత్రి
- సమస్యలపై ప్రస్తావించని అసమర్థ ప్రజా ప్రతినిధులు
- ప్రశ్నిస్తారనే సిపిఎం కార్యకర్తల అక్రమ అరెస్టులు
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు




**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 8(ప్రజాజ్యోతి) :** శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువచ్చే ఆనవాయితీని కొనసాగించిన ముఖ్యమంత్రి ని స్వాగతిస్తున్నామని, సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తూ ఓ గిరిజన కుటుంబంలో భోజనం చేయడాని అభినందిస్తున్నామని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణ సమస్యలపై ప్రకటన చేస్తారని ఎదురు చూసిన పట్టణ ప్రజల ఆశలపై ముఖ్యమంత్రి నీళ్లు చల్లారని,భద్రాద్రి అభివృద్ధి పై గత ప్రభుత్వం చూపిన వివక్షతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందని, భద్రాద్రి అభివృద్ధి పై ముఖ్యమంత్రి నోరు విప్పకపోవటం దుర్మార్గమని అన్నారు. అదే సందర్భంలో గత ముఖ్యమంత్రిలానే భద్రాచలం అభివృద్ధి పట్ల ఎటువంటి ప్రకటన చేయకుండా వివక్షతను ప్రదర్శించడం సరైనది కాదని అన్నారు. భద్రాచలం పట్టణ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లలేని అసమర్థ ప్రజాప్రతినిధులు ఉండడం ప్రజల దౌర్భాగ్యం అని అన్నారు. శ్రీరామనవమికి వారం రోజులు ముందుగానే సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ సమస్యలపై ఆందోళనలు, నిరాహార దీక్షలు నిర్వహించి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రభుత్వం, పోలీసులు అక్రమ అరెస్టులు చేసి అడ్డుకోవడం అప్రజా స్వామికమైన చర్యని అన్నారు.పోలవరం బ్యాక్ వాటర్ తో గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత పరిష్కారం చూపకుండా బిజెపి ప్రభుత్వం మోసం చేసింది. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచాలాన్ని కావాలనే ప్రభుత్వాలు పట్టించుకుకోటం లేదని విమర్శించ్చారు. ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు ప్రకటన చేస్తారని ఎదురుచూసిన ప్రజల ఆశలపై ముఖ్యమంత్రి నీళ్లు చల్లారని అన్నారు.నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా భద్రాచలం ఏజెన్సీ కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భద్రాచలం పట్ల కక్షపూరిత ధోరణిని ప్రదర్శిస్తుందని పోలవరం ముంపు సమస్యతోపాటు ఐదు పంచాయతీల సమస్యపై ముఖ్యమంత్రి బాధ్యత తీసుకొని కేంద్రం వద్దకు అఖిలపక్షంను తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రామాలయం అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని,భద్రాచలం ఏజెన్సీ కేంద్రంగా న్యాయ కళాశాల తో పాటు స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్ కుమార్,డి సీతాలక్ష్మి లు పాల్గొన్నారు.

# కోయగూడెం ఓసీ 2 ఫిట్ 2, 3 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

- రేపాకుల శ్రీనివాస్
- హైకోర్టు తీర్పు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్ర అందజేత

**టేకులపల్లి, ఏప్రిల్ 08, ప్రజాజ్యోతి:** హైకోర్టు తీర్పు అమలు చేసి కోయగూడెం ఓసీ 2 ఫిట్ 2, 3 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని భూ నిర్వాసితుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు, మంగళవారం నాడు లచ్చగూడెంలో జిల్లా కలెక్టర్ ను కలిసి నిర్వాసితుల సమస్యను విన్నవించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య కూడా జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల గిరిజన నిర్వాసితులు అన్యాయానికి గురవుతున్నారు. హైకోర్టు తీర్పు ఇచ్చినా అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. వెంటనే సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం నాయకులు దొడ్డ సంపత్ కుమార్, దొడ్డ కోటేశ్వరరావు, చీమల క్రిష్ణ, దొడ్డ లక్ష్మయ్య, దనసరి భారతమ్మ, కొర్స లక్షి , తదితరులు పాల్గొన్నారు.

# రిఫైనరీ యూనిట్ ఏర్పాటు చేయాలి

- ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలు పరిష్కరించాలి

కొక్కెరపాటి పుల్లయ్య






**అశ్వారావుపేట, ఏప్రిల్ 08, ప్రజాజ్యోతి:** ఆయిల్ ఫామ్ రైతులు ఆనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించే దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని ఆయిల్ ఫామ్ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. మంగళవారం నారంవారిగూడెంలోని ఆయిల్ ఫామ్ డివిజనల్ కార్యాలయం వద్ద ఆయిల్ ఫామ్ రైతులు వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డివిజనల్ అధికారి నాయుడు రాధాకృష్ణకు అందించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 24 వేల మంది రైతులు లక్ష ఎకరాలకు పైగా ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తున్నారని, రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల ఆయిల్ ఫామ్ గెలలు నుండి దాదాపుగా 60 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ పామాయిల్ ఉత్పత్తి అవుతుందన్నారు. రానున్న రోజుల్లో ఆయిల్ ఫామ్ తోటలు పెరిగి గెలలు భారీగా వచ్చే అవకాశం ఉందని అందువలన అప్పారావుపేట, అశ్వారావుపేటలో గల రెండు ఫ్యాక్టరీల పరిధిలో రిఫైనరీ యూనిట్ ఏర్పాటు చేయాల్సిందే అన్నారు. 2016–20 ఆయిల్ ఫెడ్ ద్వారా మొక్కలు ఇచ్చారని, గెలలు రాని మొక్కల వలన రైతులు నష్టపోయారని,రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని, రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ బోర్డు ఏర్పాటు చేసి రైతుల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఆయిల్ ఫెడ్ అధికారులు రైతులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ఆదాయ, వ్యయాలు పారదర్శకంగా వివరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు మహేశ్వర రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, అధ్యక్షులు యలమంచిలి వంశీకృష్ణ, రైతు సంఘం నాయకులు తలశీల ప్రసాద్, మోరంపూడి శ్రీనివాసరావు, ముదిగొండ రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు.